| అపొస్తలుల కార్యములు 14వ అధ్యాయము | | Acts 14 |
|---|---|---|
| ఈకొనియలో జరిగినదేమనగా, వారు కూడి యూదుల సమాజ మందిరములో ప్రవేశించి తేటగా బోధించినందున అనేకులు, యూదులును గ్రీసు దేశస్థులును విశ్వసించిరి. | 1 | And it came to pass in Iconium, that they went both together into the synagogue of the Jews, and so spake, that a great multitude both of the Jews and also of the Greeks believed. |
| అయితే అవిధేయులైన యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులలో సహోదరుల మీద పగ పుట్టించిరి. | 2 | But the unbelieving Jews stirred up the Gentiles, and made their minds evil affected against the brethren. |
| కాబట్టి వారు ప్రభువును ఆనుకొని ధైర్యముగా మాటలాడుచు అక్కడ బహుకాలము గడిపిరి. ప్రభువు వారి చేత సూచక క్రియలను అద్భుతములను చేయించి తన కృపా వాక్యమునకు సాక్ష్యమిప్పించుచుండెను. | 3 | Long time therefore abode they speaking boldly in the Lord, which gave testimony unto the word of his grace, and granted signs and wonders to be done by their hands. |
| ఆ పట్టణపు జన సమూహములో భేదములు పుట్టగా కొందరు యూదులపక్షముగాను,కొందరు అపొస్తలుల పక్షముగానుండిరి | 4 | But the multitude of the city was divided: and part held with the Jews, and part with the apostles. |
| మరియు అన్యజనులును యూదులును తమ అధికారులతో కలిసి వారి మీద పడి వారిని అవమానపరచి, రాళ్లు రువ్వి చంపవలెనని యుండిరి. | 5 | And when there was an assault made both of the Gentiles, and also of the Jews with their rulers, to use them despitefully, and to stone them, |
| వారా సంగతి తెలిసికొని లుకయొనియలోని పట్టణములగు లుస్త్రకును దెర్బేకును చుట్టుపట్లనున్న ప్రదేశములకును పారిపోయి అక్కడ సువార్త ప్రకటించుచుండిరి. | 6 | They were ware of it, and fled unto Lystra and Derbe, cities of Lycaonia, and unto the region that lieth round about: |
| లుస్త్రలో బలహీన పాదములుగల యొకడుండెను. | 7 | And there they preached the gospel. |
| అతడు పుట్టినది మొదలుకొని కుంటివాడై ఎన్నడును నడువలేక కూర్చుండియుండువాడు. | 8 | And there sat a certain man at Lystra, impotent in his feet, being a cripple from his mother's womb, who never had walked: |
| అతడు పౌలు మాట లాడుట వినెను. పౌలు అతనివైపు తేరి చూచి,స్వస్థతపొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి | 9 | The same heard Paul speak: who stedfastly beholding him, and perceiving that he had faith to be healed, |
| నీ పాదములు మోపి సరిగా నిలువుమని బిగ్గరగా చెప్పినప్పుడు, అతడు గంతులు వేసి నడువసాగెను. | 10 | Said with a loud voice, Stand upright on thy feet. And he leaped and walked. |
| జనసమూహములు పౌలు చేసిన దానిని చూచి, లుకయొనియ భాషలో - దేవతలు మనుష్యరూపము దాల్చి మనయొద్దకు దిగి వచ్చియున్నారని కేకలు వేసి, | 11 | And when the people saw what Paul had done, they lifted up their voices, saying in the speech of Lycaonia, The gods are come down to us in the likeness of men. |
| బర్నబాకు ద్యుపతి అనగా బృహస్పతి అనియు, పౌలు ముఖ్య ప్రసంగియైనందున అతనికి హెర్మేయనియు పేర్లు పెట్టిరి. | 12 | And they called Barnabas, Jupiter; and Paul, Mercurius, because he was the chief speaker. |
| పట్టణమునకు ఎదురుగానున్న ద్యుపతియొక్క పూజారి యెద్దను పూదండలను ద్వారముల యొద్దకు తీసికొని వచ్చి సమూహముతో కలిపి బలి అర్పింపవలెనని యుండెను. | 13 | Then the priest of Jupiter, which was before their city, brought oxen and garlands unto the gates, and would have done sacrifice with the people. |
| అపొస్తలులైన బర్నబాయు, పౌలును ఈ సంగతి విని తమ వస్త్రములు చించుకొని సమూహములోనికి చొరబడి- | 14 | Which when the apostles, Barnabas and Paul, heard of, they rent their clothes, and ran in among the people, crying out, |
| అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేము కూడ మీ స్వభావమువంటి స్వభావముగల మనుష్యులమే. మీరు ఈ వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి ఆకాశమును భూమిని సముద్ర<br>మును వాటిలో నుండు సమస్తమును సృజించిన జీవముగల దేవుని వైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము | 15 | And saying, Sirs, why do ye these things? We also are men of like passions with you, and preach unto you that ye should turn from these vanities unto the living God, which made heaven, and earth, and the sea, and all things that are therein: |
| ఆయన గత కాలములలో సమస్త జనులను తమతమ మార్గములయందు నడువనిచ్చెను. | 16 | Who in times past suffered all nations to walk in their own ways. |
| అయినను ఆయన ఆకాశమునుండి మీకువర్షమును ,ఫలవంతమైన రుతువులను దయచేయుచు ఆహారము ననుగ్రహించుచు | 17 | Nevertheless he left not himself without witness, in that he did good, and gave us rain from heaven, and fruitful seasons, filling our hearts with **food** and gladness. Gen |

| | | |
|---|---|---|
| ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు మేలు చేయుట చేత తన్ను గూర్చి సాక్ష్యము లేకుండా చేయలేదని బిగ్గరగా చెప్పిరి. | | 1:29. Psa 104:14. Psa 146:7 |
| వారీలాగు చెప్పి తమకు బలి అర్పించకుండ సమూహములను ఆపుచేయుట బహు ప్రయాసమాయెను. | **18** | And with these sayings scarce restrained they the people, that they had not done sacrifice unto them. |
| అంతి యొకయనుండియు ఈకొనియనుండియు యూదులు వచ్చి, జనసమూహములను తమ పక్షముగా చేసికొని, పౌలు మీద రాళ్ళు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టణపు వెలుపలికి అతనిని ఈడ్చిరి. | **19** | And there came thither certain Jews from Antioch and Iconium, who persuaded the people, and having stoned Paul, drew him out of the city, supposing he had been dead. |
| అయితే శిష్యులు అతని చుట్టు నిలిచి యుండగా అతడు లేచి పట్టణములో ప్రవేశించి, మరునాడు బర్నబాతో కూడ దెర్బేకు బయలుదేరి పోయెను. | **20** | Howbeit, as the disciples stood round about him, he rose up, and came into the city: and the next day he departed with Barnabas to Derbe. |
| వారు ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తరువాత, లుస్త్రకును ఈకొనియకును అంతియొకయకును తిరిగివచ్చి, | **21** | And when they had preached the gospel to that city, and had taught many, they returned again to Lystra, and to Iconium, and Antioch, |
| శిష్యుల మనస్సులను దృఢపరచి, విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి. | **22** | Confirming the souls of the disciples, and exhorting them to continue in the faith, and that we must through much **tribulation** enter into the kingdom of God. Matt 7:25 |
| మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసముండి ప్రార్థన చేసి వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి. తరువాత | **23** | And when they had ordained them elders in every church, and had prayed with **fasting**, they commended them to the Lord, on whom they believed. Matt 9:15, Acts 13:2, 1st Cor 7:5 |
| పిసిదియ దేశమంతట సంచరించి పంఫూలియకు వచ్చిరి. | **24** | And after they had passed throughout Pisidia, they came to Pamphylia. |
| మరియు పెర్గేలో వాక్యము బోధించి, అత్తాలియకు దిగి వెళ్ళిరి. | **25** | And when they had preached the word in Perga, they went down into Attalia: |
| అక్కడనుండి ఓడ యెక్కి తాము నెరవేర్చిన పని నిమిత్తము దేవుని కృపకు అప్పగింపబడిన వారై మొదట బయలుదేరిన అంతియొకయకు తిరిగి వచ్చిరి. | **26** | And thence sailed to Antioch, from whence they had been recommended to the grace of God for the work which they fulfilled. |
| వారు వచ్చి సంఘమును సమకూర్చి దేవుడు తమకు తోడైయుండి చేసిన కార్యములన్నియు, అన్యజనులు విశ్వసించుటకు ఆయన ద్వారము తెరచిన సంగతియు వివరించిరి. | **27** | And when they were come, and had gathered the church together, they rehearsed all that God had done with them, and how he had opened the door of faith unto the **Gentiles**. Isa 2:2, Mal 1:11, Matt 8:11, Luke 13:29, Acts 10:45, Acts 11:18, Rom 15:9, Eph 3:6, Rev 5:9, Rev 7:9, Rev 14:6 |
| పిమ్మట వారు శిష్యుల యొద్ద బహుకాలము గడిపిరి. | **28** | And there they abode long time with the disciples. |